

'బ్లా—851 యంత్రం సమాచారం ఏమీ తెలియటంలేదు—' అని నౌక నాయకుడికి ఒక నావికుడువచ్చి రిపోర్టు చేశాడు.

'ఎంత సేపటినుంచి?' నౌక నాయకుడు పరధ్యాన్నంగా అడిగాడు.

'సుమారు గంటకింద రేడియో గదిలోకి వెళ్ళాను. కొన్ని నిముషాలుగా బ్లా—851 పంపే ప్రసారాలు అందటంలేదని అక్కడ పనిచేస్తున్న అతను చెప్పాడు. ప్రత్యేకంగా ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు వాడే ప్రసారాలు పంపించి చూశాము. కాని, బ్లా—851 నుంచి మాత్రం ఎటువంటి సమాధానమూ రాలేదు. బ్లా—751, 651, 551ల నుంచి ప్రసారాలు సరిగ్గానే వస్తున్నాయి. అందుచేత మన యంత్రాలలోకాక '851 లోనే లోపం ఉందనుకుంటున్నాము,' అని చెప్పి ఆగిపోయాడు నావికుడు.

అతను చెప్పినదంతా పరధ్యాన్నంగానే వింటున్నట్లున్నాడు నౌక నాయకుడు. తన ముందున్న ఫలకంమీద అయస్కాంతపు ఘంటంతో ఏదో రాస్తూ ఉండిపోయాడు.

'ఈ సంగతిని కేంద్రం వారికి తెలియచెప్పమంటారా?' నావికుడు ఈ ప్రశ్నని కొంచెం సందేహిస్తూనే వేశాడు. స్వంత ఆలోచనలు నౌక నాయకుడికి అంతగా నచ్చవన్న సంగతి అతనికింద పనిచేసే ప్రతియొక్కరికీ తెలుసు. అయినా బ్లా—851 ప్రసారం వినిపించకపోవటం కూడా పెద్ద విషయమే అని అతనికి తెలుసు. దీనిని గురించి రేడియోగదిలో కొంత చర్చకూడా జరిగింది అప్పటికే.

నాయకుడు తలఎత్తి నావికుడివంక చూశాడు. అతని ముఖంలో చిరాకు ఏమాత్రం కనిపించలేదు. ఇంకా ఏదో ఆలోచనలో ఉన్నట్లే కనిపించాడు. హటాత్తుగా అతని పెదిమలు చిరునవ్వు ఆకారాన్ని దాల్చాయి. అతని కళ్ళుమాత్రం ఆ నవ్వుని ప్రతిబింబించటం లేదు. అతన్ని ఏదో ఆందోళన పీడిస్తూ ఉందని నావికుడు ఊహించాడు.

'కాక్సా, నీకు అసలు సంగతి తెలిసినట్లులేదు! కేంద్రనికే మనం పంపే ప్రసారాలు సరిగ్గా అందటం లేదు...' ఈ మాటలు అని నాయకుడు లేచి నుంచున్నాడు. తను కూర్చున్న బల్లని చుట్టి ఇవతలకి వస్తూ. 'ఇంకొక పది నిముషాలలో ప్రత్యేకంగా సమావేశం ఒకటి జరిపి ఈ పరిస్థితిని చర్చించాలి...' అన్నాడు.

నావికుడి వళ్ళు ఝల్లుమన్నది. కేంద్రంతో తమ నౌక ప్రసార బాంధవ్యాలు చెడిపోతే...

* * *

హరి తన చుట్టూ కలయ చూశాడు. తనముందు చిన్న బయలు ప్రదేశం ఉంది. దాని మధ్య ఒక కొలను ఉంది. ఆ మసక వెలుతురులో కూడా అది పాడుబడిపోతూ ఉందని తెలుస్తోంది. బయలు ప్రదేశం అవతల చెట్ల ఆకారాలు నల్లగా దట్టంగా కనిపిస్తున్నాయి. వెనక్కి తిరిగి చూశాడు. అటు పక్కకూడా చెట్లు గుబురు చీకటిగా ఉంది.

సుమారు అరగంటముందు తనూ, తన స్నేహితుడు రామలింగం వస్తున్న కారు చెడిపోయి ఆగిపోయింది. దానిని బాగు చెయ్యటానికి అక్కడికి సుమారు ఇరవయి మయిళ్ళ దూరంలో ఉన్న రామాపురానికి వెళ్ళి కారు మెకానిక్‌ని తీసుకురావాలని రామలింగం చెప్పాడు. రామాపురం వయిపు వెళ్ళే లారీని ఒకదానిని ఆపి అందులో వెళ్ళవచ్చునని ఇద్దరూ తీర్మానించుకున్నారు. కొంతసేపు ఇవీ అవీ మాట్లాడిన తర్వాత తనకి కాస్త పచార్లు చెయ్య బుద్ధి వేసింది.

'పొద్దున్నించి కార్లో కూర్చుని విసుగ్గా ఉంది, అలా నడిచివెళ్ళి వస్తా,' అని రోడ్డుదాటి కొన్ని గజాలు ముందుకి నడిచి వెళ్ళాడు. రామలింగం సమాధానం ఇవ్వకుండా కారుకి దగ్గరే ఒక చిన్న జంపఖానా పరిచి దానిమీద నడుము వాల్చాడు. అతని బద్ధకపు అలవాట్లని గురించి హరీ, తక్కిన స్నేహితులూ కూడా వేళాకోళం చేస్తూనే ఉంటారు; రోడ్డు అంచునే ఇరువయిపులా చెట్లు దట్టంగా ఎదిగి ఉన్నాయి. ఎంత జాగ్రత్తగా చూసినప్పటికీ తనకి తన పక్కనే ఉన్న చెట్ల అవతల చీకటి తప్ప వేరె ఏమీ కనిపించలేదు. అమాంతంగా అతనికి వాటి లోపలికి వెళ్ళాలని అనిపించింది. చెట్లలోకి ప్రవేశిస్తూ ఉండగా వెనకనుంచి రామలింగం అరుపు వినిపించింది—'ఏయ్ హరీ ఎక్కడికి?' అని.

'ఇప్పుడే వచ్చేస్తున్నా!' అని తను అనాలోచితంగా ముందుకి వెళ్ళిపోయాడు. సగం చీకటిలో చెట్ల మధ్య నడుస్తూ ఉంటే అనుభూతి ఎంతో వింతగా ఉంది. మళ్ళీ బయలుప్రదేశంలోకి రాగానే మరొక ప్రపంచంలోకి వచ్చినట్లయింది. కీచురాళ్ళ రొద తప్ప వేరే చప్పుళ్ళు ఏమీ వినిపించటంలేదు.

హరి వంగి నేలమీద పడి ఉన్న చిన్న రాతిని ఒకదానిని ఏరి కొలనులోకి విసిరాడు. చిన్న శబ్దంతో అది మునిగిపోయింది, వెంటనే కప్ప ఒకటి అరి

పించి. మళ్ళీ ఆ ప్రదేశంలో కీచురాళ్ళ శబ్దం మాత్రమే వినిపించటం మొదలు పెట్టింది.

తన తలలో తిరిగే అర్థంకాని ఆలో చనలకి నవ్వుకుంటూ హరి కొలనుని సమీ పించాడు. తను వేసిన రాయి మునిగిన చోటునుంచి వలయాకారమయిన అలలు బయలుదేరి అప్పుడప్పుడు సన్నగా విరిసి మాయమయిపోతున్నాయి. ఇంకొక రాయి తీసివేద్దామనుకుని కాలిముట్టా, ప్రదేశాన్ని కలయ చూశాడు. ఇంతలో కొలనులో నుంచి పెద్ద శబ్దం వినిపించి ఉలిక్కి పడి అటు చూశాడు. నీటిలోనుంచి నల్లటి ఆకారం ఒకటి నెమ్మదిగా పయికి వస్తోంది.

* * *

హరి ఈ చీకట్లో చెట్లలో ఎందుకు తిరుగుతున్నాడు, అని అనుకున్నప్పటికి రామలింగానికి మళ్ళీ అనుమానం అతని టానికి [illegible] చేసింది. సిగరెట్టు ఒకటి తీసి ముట్టించాడు. అతని ఆలోచన లన్నీ హరి చెయ్యబోయేదే తిరుగు తున్నాయి. హరి ఏదయినా చోటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు వెళ్ళిపోదామా అని ఎదురు చూస్తున్నాడు. దూరంగా ఏదో చప్పుడు వినిపించి హరే ప్రమాదాని కేమి చూశాడు కాని కొన్ని నిముషాలదాకా ఏదీ కనిపించకపోయేటప్పటికి మళ్ళీ సముకొన టానికి సిద్ధమయ్యాడు. ఇంతలో హరి ఇంకా తిరిగి రాకపోవటం జ్ఞాపకం వచ్చింది. 'ఏమిటి ఇతను చీకట్లో పికార్లు చేస్తున్నా' డనుకుంటూ రోడ్డు దాటి హరి చెట్లలోపలికి వెళ్ళిన చోటు ఏదయి ఉంటుందని పరిశీలించసాగాడు. అతనికి అన్ని కాలిబాటలే, అన్నీ ఒద్దం కులే కనిపించాయి. ఎక్కడ లోపలికి వెళ్ళాలో తెలియలేదు. ఏమనుకున్నాట్టో 'హరి!' అని కేక వేశాడు. కొన్ని క్షణాలు ఆగి మళ్ళీ పిలిచి చూశాడు. ప్రత్యుత్తరంగా తిరిగి ఏ అరుపూ వినిపించలేదు.

ఆ సమయంలో అక్కడికి అతి సమీపం నుంచి అనిపించే కారు హారన్ శబ్దం బిగ్గరగా వినిపించింది. వెనువెంటనే ఇంజన్ శబ్దం కూడా సన్నగా వినిపించి ఆగిపోయింది. రెండురకాల శబ్దాలూ తాము కారులో వచ్చిన దిక్కునుంచే వస్తున్నట్లు తోచింది. రామాపురం త్వరలో చేరుకునే అవకాశం వచ్చిందని సంతోషం కలిగింది

రామలింగానికి. అటువేపు చూస్తూ ఆ వేపు దూరంగా కదిలే వెలుగులు ఏదో నుంచుని ఉండిపోయాడు. అతని ఆత్రానికి మోటారుబండి దానిని సూచించింది. తగినట్లే బండి దీపాలు కనిపించటానికి కొన్ని క్షణాల తర్వాత రెండు పెద్ద కాంతి వలయం అయింది కాని ఎలాగయితే దీపాలు కనిపించాయి. వచ్చేబండి శబ్దం



కూడా అధికం అయింది. వచ్చేది లారీయే అయి ఉంటుందని రామలింగం గ్రహించాడు. రోడ్డు మధ్యకి జరిగి దానిని ఆపటానికి సిద్ధంగా నుంచున్నాడు.

అనతికాలంలో లారీ డ్రయివరుతో అన్ని వివరాలూ మాట్లాడి రామాపురంలోనే తగిన మెకానిక్కు దొరుకుతాడని తెలుసుకున్నాడు. తను రామాపురం వెళ్ళాలి కాని కారు సంగతేమిటి? లారీ డ్రయివరుతో తన సందేహం గురించి చెప్పాడు.

'ఇక్కడ పులిగిట్లా ఏమీ లేవండి కాని హారన్ కొట్టి చూద్దాము!' అన్నాడు అతను. రెండుమూడుసార్లు హారన్ వాయించాడు. కొన్ని నిముషాలదాకా అలాగే ఉండిపోయారు కాని ఎవరి జాడ కనిపించలేదు.

'ఎలాగూ ఒకరిక్కడే ఉండాలి కదా! మనం వెడదాము రండి, ఈ పాటికి అతను గ్రహించే ఉంటాడు — ఎందుకన్నా ఓ స్లిప్పు వేద్దాం,' అని రామలింగం లారీ ఎక్కి కూర్చున్నాడు. డ్రయివరు గేరు వేసి బండిని ముందుకు పోనిచ్చాడు.

* * *

'నౌక 714 తో ప్రసార బాంధవ్యాలు పోయాయి. వారిప్పుడు ఎక్కడున్నారో మనం ఊహించవలసిందే కాని సరిగ్గా తెలుసుకోలేము...' క్రైప్రగ్రహం మీద అంతరిక్ష నౌకాదళం కేంద్ర కార్యాలయంలో ఆ ప్రమాదాన్ని ఉన్నతాధికారుల సంఘం ఒకటి చర్చిస్తోంది. ఈ మాటలు అన్న అధికారి అక్కడ ఉన్న వారందరిలోనూ పెద్దవాడవటమే కాక, ఆ గ్రహం మీద అంతరిక్ష నౌకా దళానికి సంబంధించిన అధికారులందరి కన్నా పెద్దవాడు. అతని పయిన క్రైప్రగ్రహం అంతర్జాతీయ సభ అత్యున్నత అధికారులు కొందరు మాత్రమే ఉంటారు. అంతర్జాతీయంగానే కాక, 'అంతర్గ్రహ' సంఘాలలో కూడా అతని అంతస్థు చాలా పెద్దది. అతని పేరు క్రెప్న. అతని మాతృభాషలో దీని అర్థం 'కప్ప' అని. ఎన్నోసార్లు అంతరిక్ష యాత్రలు ఆకాశంలో మారుమూలలకి చేసి వచ్చాడు కాబట్టి అతన్ని అతని దగ్గర స్నేహితులు 'కూపస్థమండూకం' అని వేళాకోళం చేస్తూ ఉంటారు.

## బ్లా 851

'ఈ సామ్రాజ్యం మనది అంతర్జాతీయ సభకి మన నివేదిక ఇవ్వాలి! నౌక 714 మన నక్షత్ర మండలం అంచుల దాకా వెళ్ళి తిరిగి వస్తోందని మీకందరికీ తెలుసు. ఎంతో విలువైన సాంకేతిక సమాచారాన్ని సేకరించటమే కాక 'స్మై' గ్రహం వారి సుహృద్భావ సందేశాలని, వారి ప్రతినిధులని కొందరిని కూడా తీసుకు వస్తోంది.

'పోయిన సంవత్సరం మనం పెద్ద నౌక నౌకదానిని కోల్పోయాము. దాని పర్యవసానము చాలా పెద్ద అలజడి బయలు దేరింది. మళ్ళీ నిధానిలోగా మరొక నౌక పోగొట్టుకుంటే రాజకీయంగా పెద్ద గొడవ రాగలదని మన దేశం అధ్యక్షులు నన్ను హెచ్చరించారు! స్మై గ్రహం ప్రతినిధులు సురక్షితంగా ప్రయాణం చేసే బాధ్యత కూడా మనదేనని వేరే చెప్పనవసరం లేదు...' క్రెప్న ఇంకా ఏదో చెప్పబోతూ ఉండగా బల్లమీద అతని ముందు ఉన్న చిన్న టెలివిజన్ తెర ఒకటి వెలిగింది. చిన్న గంట ఒకటి మోగిన తర్వాత ఆ తెర మీద ఒక ముఖం కనిపించింది. అది క్రైప్ర గ్రహం ప్రధాన ప్రసార కేంద్రం అధికారిది.

'మీ సమావేశానికి అంతరాయం కలిగిస్తున్నందుకు క్షమించండి! కాని, అతి విచిత్రమయిన సంఘటన ఒకటి జరిగింది...

'బ్లా—851 అకాలంగా తిరిగి వచ్చేసింది! దానితోబాటు ఒక వ్యక్తి వచ్చాడు. అతను మాట్లాడే భాష ఏదీ మనకి తెలిసినదికాదు కాని యంత్రాల సహాయంతో కొంత అనువాదం సాధించాము. కొన్ని గంటలలో అతని సంభాషణని పూర్తిగా అనువాదం చెయ్యగలుగుతాము. ప్రస్తుతం మాకు అర్థం అయినదేమిటంటే అతను వచ్చిన గ్రహం సాంకేతికంగా చాలా వెనుకబడి ఉన్నట్లు కనిపిస్తుంది! వాళ్ళింకా వారి ఉపగ్రహం మీదకి ఒకసారి మాత్రం దిగగలిగారని తెలుస్తోంది.

'ఇంకా ఇతర వివరాలు ఇప్పుడే చెప్పమంటారా? లేకపోతే మీరు ఇక్కడికి వచ్చి స్వయంగా ఈ వ్యక్తిని పరీక్షిస్తారా?'

ఈ ప్రసంగం చివర ఉన్న ప్రశ్నకి క్రెప్న వెంటనే సమాధానం చెప్పలేదు. తనతోటి సంఘ సభ్యుల వంక ప్రశ్నార్థకంగా చూశాడు. వారిలో ఒకరు గొంతు సవరించుకుని, 'ఈ ఆగంతకుడిని మనం అందరం పరీక్షిస్తే మంచిది!' అన్నాడు.

* * *

'అదిగో ఆ దీపాలే రామాపురం ఊరివి సార్!' అన్నాడు లారీ డ్రయివరు రామలింగంతో. అతను చూపించిన దీపాలు నిలంగా, సమృద్ధిగా మెరుస్తున్నాయి. వాటి మధ్యలో ఆకాశం కూడా సన్నగా వెలుగుతున్నట్లు కనిపిస్తోంది.

'పెద్ద ఊరే అనుకుంటాను,' అన్నాడు రామలింగం.

'అవును, ముప్పయి వేల జనాభా ఉండచ్చు—' అంటూ లారీ డ్రయివరు సిగరెట్టు కొంచెం పీల్చాడు. '—మంచి మెకానిక్కులే ఉంటారయ్యా...! ప్రయాణమనగానూ పెద్ద సామాన్లు తోపుకి తీసుకుపోవాలా, ఊరిలోకి వెళ్ళగానే వస్తుందని?'

'మర్యాదాపు పెద్దపెట్లయ్యా!' అని నవ్వుకున్నాడు లారీ డ్రయివరు. 'అక్కడ మంచి మెకానిక్కులే ఉన్నారు ... వాడ పేరేంటయ్యా? సింగనా? బలేమంచి...' అతనిమాట మధ్యలోనే ఆగిపోయింది. లారీ కీచు శబ్దంచేస్తూ ఆగిపోయింది. ఆ కుదుపుకి రామలింగం ముందుకి పడ్డాడు. చెయ్యి అడ్డం పెట్టుకుని దెబ్బ తగలకుండా ఆగగలిగాడు. ఇంతలో లారీ డ్రయివరు తల బయటపెట్టి అరుస్తున్నాడు.

'ఏం, బావాల్యుందా? లేపోతే పోసెయ్యావయిందా? కళ్ళు కనిపించటంలా?...'

అతని సందడింపు అంతటితో ఆగక కొంత తీవ్రంగా మారింది. రామలింగం రోడ్డుమీదకి పరీక్షగా చూశాడు. లారీ లైట్లలో అస్పష్టంగా మనిషి ఆకారం ఒకటి కనిపించింది. అతని మనస్సులో మెరుపులాంటి ఆలోచన ఒకటి మెరిసి మాయమయింది. వెంటనే తలుపు తెరిచి కిందకి దూకాడు.

'హరీ!' అని అరిచాడు.

* * *


కళ్ళముందే పయికి లేచిన ఆ వస్తువు కదలటం ఆగిపోయింది. దానిమీద నీటి చారలు అస్పష్టంగా మెరుస్తున్నాయి. అది సుమారు పదిలగుగులెత్తూ, ఆరు అంగుళాల వెడల్పూ ఉన్న పెట్టెలాగ కనిపించింది. ఆ చిన్న కొలనుని ఆ వస్తువు పూర్తిగా ఆక్రమించేసింది. అది ఎక్కడి నుంచి వచ్చిందో, ఎలా వచ్చిందో ఏమిటో హరికి అర్థం కాలేదు. అయితే ఆ వస్తువు ప్రమాదకరమయినది కాదా, అన్న ఆలోచన కూడా అతనికి కలగలేదు. అనుకోకుండా దాని దగ్గరికి నడిచి వెళ్ళాడు. ఇంతలో ఒక విచిత్రమయిన శబ్దంతో ఆ పెట్టెకి ఒక వయిపు తలుపులాగ తెరుచుకుంది. లోపల నీలంగా వెలుగుతోంది కాని వివరాలేమీ కనిపించవలేదు హరికి. మంత్రముగ్ధుడిలాగ ఆ వస్తువుకి మరింత సమీపంగా వెళ్ళాడు. కొలను నెమ్మదిగా ఒకటే దిగితే లోపలికి అడుగువేసి ప్రవేశించవచ్చుననే ఊహా కలిగింది అతనికి. మరుక్షణం పెట్టె లోపలికి ప్రవేశించాడు. సన్నటి నీలం వెలుతురులో అదొక చిన్న గదిలాగ ఉందని గ్రహించాడు. ఇరుకయినా పడుకునేందుకు పక్కలాగ కలిపించేవి లేవు. గోడలమీద ఏవేవో మీటర్లూ, స్విచ్‌లు కనిపించాయి. అప్పటికి అతని ధోరణి మారలేదు. ఎందుకో తనకే తెలియకుండా ఒక మంచంమీదికి వెళ్ళి పడుకున్నాడు. అంతా ఏదో 'సయిన్స్ ఫిక్షన్' సినిమా లాగా ఉంది అతనికి. మంచంమీద పడుకోగానే 'మంచం'లోనుంచి కొన్ని సాధనాలు ప్రత్యక్షమయి అతని తలనీ, చేతులనీ, కాళ్ళనీ మృదువుగానే కాని బలంగా కూడా నిర్బంధించి పట్టుకున్నాయి. ఆ తర్వాత ఆ గది చీకటి అయిపోయింది. చీకటితో బాటు ఒక అవర్ణనీయమయిన శబ్దం ఆవరించింది. కొన్ని క్షణాలలో హరి చైతన్యాన్ని కోల్పోయాడు. కోల్పోయే ముందు మాత్రం భయం ఏదో అతని మనస్సులోకి తొంగి చూసి మాయమయింది......

'జరిగినది ఇదీ! మా అంతరిక్ష పరిశోధనశాఖవారు బ్లా—851 వంటి యంత్రాలని ఈ నక్షత్ర మండలంలో కొన్నిచోట్ల ఉంచుతున్నారు అవి సాంకేతిక సమాచారాన్ని సేకరించి పంపుతాయి. కొన్ని సమయాలలో వస్తువులనీ, వ్యక్తులని కూడా తీసుకురాగలవు. వాహకాలవు! దాని ద్వారా ప్రయాణంచేసే వస్తువులు కేవలం ఆకాశంలో మాత్రం వెళ్ళవు — కాలంలో కూడా ప్రయాణం చేస్తాయని, మీరు గ్రహించే ఉంటారు.

'నక్షత్ర మండలంలోని ఎన్నో గ్రహాల వారు ఈ రకం సమాచార సేకరణ ప్రయోగాలు చేస్తూ ఉంటారు. ఈ ప్రాంతంలో ఉమ్మడి ప్రయత్నాలు ఎన్నో జరుగుతూనే ఉంటాయి, వాటిలో బ్లా—851 రకం యంత్రాలది ఒకటి.

'ప్రసార సౌకర్యంకోసం ఈ యంత్రాల ప్రసారాలని కొన్ని నౌకలకి కలిపి అక్కడ నుంచి అందవలసిన వివిధ గ్రహాల మీదకి పంపుతూ ఉంటాము. ప్రస్తుతం, బ్లా—851 విషయములో ఒక చిక్కు వచ్చింది! అది బ్లా 714 నౌక ద్వారానే పని చేస్తూ ఉంటుంది. పద్ధతి ప్రకారం మీరు '714' చేరి ఉండాలి కాని నేరుగా ఇక్కడికే వచ్చేశారు! అది ఏదో యాంత్రిక లోపం వల్ల జరిగి ఉంటుంది. మీ అదృష్టం కొద్దీ వేరే ప్రమాదం ఏమీ లేకుండా ఇక్కడికి చేరారు! ఇటువంటిది ఎప్పుడూ ఇంతకి ముందు జరగలేదు. ఇప్పుడు ఏమి చెయ్యాలో మా అంతర్జాతీయ సభ అంతరిక్ష వ్యవహారాల ప్రత్యేక సంఘం ఒకటి నిర్ణయిస్తుంది. అంతదాకా మీరు ఈ పరిశోధనా కేంద్రం అతిథిగా ఉంటారు. నిర్ణయం మరికొన్ని

## ఈ బొమ్మలలో లోపించిన దేమిటి?



(జవాబు 64 పేజీలో చూడండి)

గంటల్లో మీకు తెలియగలదు...'

హరి ఒక పెద్ద గదిలో మరికొందరు వ్యక్తులతో ఒక బల్ల చుట్టూ కూర్చుని వుయి ఉపన్యాసాన్ని యంత్రం ద్వారా అనువాదం అయిరాగా విన్నాడు. తను కల గంటున్నదీ, మేలుకుని ఉన్నదీ నిర్ణయం చేసుకోలేనే అతను తన పరిస్థితిని కొంత అవగాహన చేసుకున్నాడు. తను భూగోళానికి చాలా దూరంలో ఉన్నటు వంటి ఒక గ్రహం మీద ఉన్నాడు. ఆ గ్రహం ఇంచుమించు భూగోళం వంటిదే. దానిపేరు 'క్రెసా' అని తనని కలుసుకుని పరీక్షించిన వారు చెప్పారు. ఆ గ్రహం మీద నివసించేవారు ఇంచుమించు భూగోళ వాసులలాగే ఉన్నారు కాని అంత వైవిధ్యం లేదని హరి తెలుసుకున్నాడు. అంటే గోళం మీద ఉండేవారు చిన్న తేడాలతో ఒకే రకంగా కనిపిస్తారని హరి ఊహించ గలిగాడు.

యంత్రంలో నుంచి వచ్చిన మాటలని జాగ్రత్తగా విని తను మాట్లాడదలుచుకున్నట్టు హరి చెయ్యి ఎత్తాడు.

'క్రెసా గ్రహం మీద నాకు లభించిన ఆదరాభిమానాలకి కృతజ్ఞుడిని. మీరు నా సమస్య గురించి తీసుకుంటున్న శ్రద్ధకి కూడా కృతజ్ఞుడినే! అయితే నా పరిస్థితి ఏమిటో నాకు స్పష్టంగా తెలుసుకోవాలని ఉంది. నేను విన్నదానినంతా బట్టి బ్లా— 851 ద్వారా నేను మా గ్రహం చేరుకోటానికి వీలులేదని, నౌక 714తో ప్రసార సంపర్కం కుదిరితే కాని బ్లా—851కి మీరు నేరుగా ఏ ప్రసారమూ చెయ్యలేక పోతున్నారు, అవునా?'

అనువాదం యంత్రం హరి మాటలని తర్జుమా చేసింది. క్రెసా ప్రతినిధి ఒకడు పక్కవారితో గుసగుసలాడి, తర్వాత హరి ప్రశ్నకి సమాధానం ఇచ్చాడు.

'అవును!'

'సరే, కనీసం నేనెక్కడున్నానో అది అయినా తెలిసింది... ఇదివరకు సాంకేతికాభివృద్ధి సాధించని వారితో మీరు సంబంధ బాంధవ్యాలు ఏమీ కల్పించుకోరని విన్నాను. ఇది ఎట్టి పరిస్థితులలోనూ దాటకూడని నిబంధన అని కూడా విన్నాను. అంటే, ఒకవేళ నన్ను మా గ్రహంమీదకి తిప్పి పంపించివేసినా అది రహస్యంగానే

# బ్లా 851

జరగాలన్నమాట! అందుచేత, నాకు తోచిన సూచన ఒకటి చెప్తాను. దానిని కూడా మీ అంతరిక్ష వ్యవహారాల సంఘం పరిశీలించాలని కోరుతున్నాను!

'నేను ఇక్కడికి వచ్చిన కొన్ని రోజుల్లోనే క్రెప్పా అనే ఆయనతో మాట్లాడాను. ఆయనతో మాట్లాడే అవకాశం తిరిగి కల్పించమని ప్రార్థిస్తున్నాను...'

* * *

'ఏంటిసార్! మీరేనా కారుదగ్గర వదిలి పెట్టినవారు? మరయితే ఇక్కడిదాకా ఎలా వచ్చారు?' లారీ డ్రయివరు ఎసిస్టెంటు రామలింగాన్ని అడిగాడు.

'లేదు నే లేచే వచ్చాలే... రామలింగం! ముందు లారీ ఎక్కు తర్వాత అంతా చెప్తాను!' రామలింగం ప్రశ్నలని కూడా కొట్టివేస్తూ అతన్ని ముందుకి తోసుకు వెళ్ళాడు హరి.

లారీ కదలబోతూ ఉండగా డ్రయివరు ఎసిస్టెంటు మళ్ళీ అడిగాడు—' నా ముందు లారీ ఏదీ కూడా వెళ్ళలేదే ఈ పదిహేను మయిళ్ళూ ఎలా వచ్చారు సార్?' అని.

'లారీలో రాలేదు లేవయ్యా!' అన్నాడు హరి నవ్వుతూ.

'హాఁ, అలాగా సార్...' అన్నాడు లారీ డ్రయివరు ఎసిస్టెంటు ఏదో అర్థం అయినట్టుగా.

* * *

నౌక 714 నాయకుడు రాసుకున్న నివేదికలో కొన్ని భాగాలు—

'కేంద్రంతో ప్రసారాలు సాగటం లేదన్న వార్తని రహస్యంగా ఉంచాలని ఎంత ప్రయత్నించేసినా వీలులేకపోయింది. క్రమంగా నౌకలో ఎన్నో వర్గాలవారు భయాందోళనలతో తల్లడిల్లిపోవటం మొదలుపెట్టారు. అందులో, 'స్మా' గ్రహంనుంచి వస్తున్న జట్టువారు మరింత భయపెడటం ప్రారంభించారు. వారిలో కొందరు మా సామర్థ్యాన్ని శంకించటం ప్రారంభించారు...

'...ఈ నౌక ప్రయాణం, గమ్యం అన్నీ సందిగ్ధావస్థలో ఉన్నాయి. కేంద్రంతో ప్రసారాల రాకపోకలు తెగిపోయినప్పుడు ఏ చిన్న ప్రమాదం వచ్చినా అది మా వినాశానికి దారితీసే అవకాశం ఉంది......

'...ఇంతలో విచిత్రమయిన సంఘటన ఒకటి జరిగింది. బ్లా—851 ద్వారా వస్తువుల రవాణాచేసే ఈ నౌక సంస్థ పనిచేసే బ్లా—851, కేంద్రంతో మాత్రమే సంబంధాలు కలిగి ఉండి ప్రసారాలు జరుపుతూ పని చెయ్యటం ఆగిపోయింది అని నేను ఊహించాను. కాని, హఠాత్తుగా వస్తువుల రవాణాకి వాడే గదిలో ఒక వ్యక్తి ప్రత్యక్షం అయ్యాడు. అతను బ్లా—851 ద్వారా ఇక్కడికి వచ్చి ఉంటాడని అనుకున్నాను కాని, అతను తనతో కొన్ని పత్రాలు తీసుకువచ్చాడు అవి మన కేంద్రంవారు పంపినవి! ఈ పత్రాలని పరిశీలించగా ఈ వ్యక్తి అసలి భాషలో 'భూగోళం' అనే గ్రహంనుంచి వచ్చాడనీ, రావటం మాత్రం బ్లా—851 ద్వారానే వచ్చాడని తెలుసుకున్నాను.

'...అతను పద్ధతి ప్రకారం ఈ నౌక మీదకి వచ్చి ఉండాలి. ప్రమాదవశాత్తు నేరుగా క్రెస్సా గ్రహంమీదకి వెళ్ళిపోయాడు. అక్కడ మన గ్రహ ప్రతినిధికి సంబంధించిన సంగతులు, సాంకేతిక పద్ధతులు అన్నీ తెలుసుకున్నాడు...

'...మన నౌకకి వచ్చిన ప్రమాదాన్ని గురించి తెలుసుకుని మన కేంద్రం నౌకకి ఒక సూచన చేశారు. అతని ప్రతిరూపాన్ని వస్తువుగా వాడి ఈ నౌక మీదకి పంపి చూడమన్నారు. కొంతకాలం కింద ఈ పద్ధతిలో ఏర్పడిన లవకతవక వల్ల తాను అంతరిక్షంలోకి మాయమయి పోయే ప్రమాదం ఉందని గ్రహించాడు.

ఈ ప్రమాదాన్ని తాను ఎదుర్కోంటున్నందుకు మన గ్రహం అంతర్జాతీయ అంతరిక్ష సభ అధికారులు తనని ఈ నౌక మీద నుంచి తన గ్రహం మీదకి మార్చే ప్రయత్నం చెయ్యవలసిందిగా కోరాడు. ఈ కోరికని సభవారు అత్యవసరంగా పరిశీలించి ఆమోదించారు...

'...కేంద్రం వారు ఈ వ్యక్తి—అతని పేరు 'హరి' అని చెప్పాడు — ద్వారా వచ్చిన సూచనల, సామగ్రి సహాయంతో మళ్ళీ మన గ్రహంతో ప్రసార సంబంధాలు ఏర్పడ్డాయి! ఇది అందరికీ హర్ష కారణం అయింది! 'స్నా' గ్రహం వారి ఆనందానికి అంతులేదు! అందరూ 'హరి' సాహసాన్నీ, పరోపకారదృష్టినీ మెచ్చుకున్నారు!...

'...'హరి'ని ఇప్పుడే అతని గ్రహం మీదకి పంపించివేశాము. సురక్షితంగా చేరుతాడని అందరి ప్రార్థనా, కోరికా కూడా! ఇక అతని గ్రహమండలంలో 'బ్లా' యంత్రాల స్థాపన, ప్రయోగం అవసరం ఉండదని కేంద్రంవారు నిర్ణయించారు.

'...ఈ విచిత్ర సంఘటనల జ్ఞాపకార్థంగా 'హరి'కి నేను వాడే అయస్కాంతపు ఘంటాన్ని ఇచ్చాను. అది 'ల్నా' లోహమిశ్రంతో చేసినది. అది చీకటిలో సన్నగా వెలుగుతుంది, ఉక్కుకన్నా కొన్ని రెట్లు బలం కలది...

* * *


'హరీ! నువ్వింతకీ లారీకన్నా ముందుగా ఎలా వచ్చేశావు? అంతా వింతగా ఉంది?'

ఇద్దరు మెకానిక్కులు దీపం వేసుకుని వాళ్ళ కారుని బాగుచేస్తూ ఉంటే రామలింగం, హరి రోడ్డు ప్రక్కనే వేసిన రాళ్ళమీద కూర్చుని మాట్లాడుకుంటూ ఉండగా రామలింగం ఈ ప్రశ్నని హఠాత్తుగా వేశాడు.

హరి చిరునవ్వుతో తన జేబులోనుంచి ఒక కలంవంటి వస్తువుని తీసి రామలింగానికి ఇచ్చాడు.

'పెద్ద ప్రయాణమే ఒకటి చేసి వచ్చాను. దాని కిదే గుర్తు! అదంతా వేరే కథ, ఇంకోసారి చెప్తాలే......' ●

# బొమ్మల నుడికట్టు




**ఆధారాలు**

[అన్నిమాటలకీ ఆధారాలు ఇవ్వబడటం లేదు. కొన్నిటిని బొమ్మల సహాయంతో తేలికగా తెలుసుకోవచ్చు!]

**అడ్డము**

5. కేశములు కలగా పులగం అయిన మాట. (బహువచనంలో ఉంది కాబట్టి చివరి అక్షరం గ్రహించటం తేలిక!)

7. వనిత (ఈ ఆధారం మొదటి మాట తెలుసుకొనవలసిన మాట చివర ఉంటుంది!)

9. అన్నంనిండా ఉండే వాటిలో ఒకటి మాత్రం.

11. ఢిల్లీ పక్కనే ప్రవహించే నది పేరు!

13. శ్రీకృష్ణుడి వంశం ఏది?

15. ఒక చెట్టు పేరు కూడా ఇలాగే ఉంటుంది!

16. ఊదేవాద్యం బూరుగు—మొదట, పారా—చివర చూస్తే ఏమిటో తెలుస్తుంది?

**నిలువు**

2. మూల్యము!

3. ఉరుముతోబాటు కనిపించేది తిరగబడి! (అంటే మాట తల కిందులుగా రాయాలి!)

11. ప్రాసతోబాటు అవసరమయిన ఇది మునిరూపంలోకూడా ఉండవచ్చు!

12. ముందున, చివరా, మధ్యగా— మొత్తంమీద పెద్ద ఢంకా!

13. యజ్ఞమువంటిదే.

14. తమలపాకుతోబాటు ఇదీ!

(సమాధానాలు 64 పేజీలో)